@netifocusnews @focustv www.netifocusnews.com
TS-18-0006625
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
FOCUS TELUGU TV అనునిత్యం - ప్రజాపక్షం
COMPLIMENTARY COPY
తెలుగు డిజిటల్ దినపత్రిక
ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | బుధవారం 27, డిసెంబర్ 2023 | పేజీలు: 04





# పారిశ్రామికాభివృద్ధిని కొనసాగిస్తాం

## ఫాక్స్‌కాన్ ప్రతినిధులకు సిఎం హామీ

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్26:

తెలంగాణ రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అభివృద్ధిలో రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా నిలబెడతామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తామని.. ఫాక్స్‌కాన్ సంస్థ తెలంగాణలో చేపట్టబోయే భవిష్యత్ ప్రాజెక్టులకు మిగతా 2లో..

# వెహికల్ చలాన్లపై భారీ రాయితీ

- అమల్లోకి తెస్తూ ప్రభుత్వం జీవో జారీ

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్26:




వాహనదారులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. పెండింగ్ చలాన్లపై రాయితీ ఇస్తామని ఇటీవల ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి.. అనుకున్నట్లుగానే పెండింగ్ చలాన్ల రాయితీపై జీవో విడుదల చేశారు. మంగళవారం నుంచే పెండింగ్ చలాన్లపై రాయితీ వర్తిస్తుందని జీవోలో తెలిపారు. ఇటీవల కాలంలో పెండింగ్ చలాన్లు పెద్ద సంఖ్య మిగతా 2లో..

# తెలంగాణలో ఎంపి ఎన్నికలపై బిజెపి నజర్

- 28న హైదరాబాద్‌కు వస్తున్న అమిత్ షా
- కొంగర కలాన్‌లో నేతలతో సమీక్ష

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్26:

లోక్‌సభ ఎన్నికలకు తెలంగాణ బీజేపీ కసరత్తు మొదలు పెట్టింది. టీబీజేపీ నేతలకు దిశానిర్దేశర చేసేందుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ నెల మిగతా 2లో..

# భారత వాణిజ్య నౌకలపై దాడిని ఉపేక్షించం

- సముద్ర దొంగలు ఎక్కడ దాక్కున్నా వదలబోం
- దాడి చేసిన వారు సముద్రంలో దాక్కున్నా పట్టుకుంటాం
- కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ స్పష్టీకరణ




నేటి ఫోకస్ న్యూస్, ముంబయి-డిసెంబర్26:

భారత్‌కు వస్తోన్న వాణిజ్య నౌకలపై ఇటీవల జరిగిన దాడులను కేంద్రం తీవ్రంగా పరిగణించినట్లు రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. నౌకలపై వరుస దాడుల నేపథ్యంలో సముద్ర జలాల్లో గస్తీని ముమ్మరం చేసినట్లు వెల్లడించారు. ఈ దాడులకు పాల్పడిన వారు సముద్రంలో ఎక్కడ దాక్కున్నా.. వేటాడి, పట్టుకుంటామని స్పష్టం చేశారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్వదేశీ పరిజ్ఞానంతో మిగతా 2లో..



# తెలంగాణకు నిధులివ్వండి

## బిఆర్ఎస్ ఆర్థిక విధ్వంసం నుంచి కాపాడాలి

- పెండింగ్ నిధులు విడుదల చేస్తేనే మనుగడ సాధ్యం
- పాలమూరు-రంగారెడ్డికి జాతీయ హోదా
- స్టీల్ ప్లాంట్, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఐఐఎం, సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని వినతి
- మోడీని కలిసి విన్నవించిన డిప్యూటి సిఎం భట్టి
- సిఎం రేవంత్‌తో కలిసి మీడియాతో వెల్లడి..

నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ-డిసెంబర్26:



తెలంగాణకు రావాల్సిన ప్రయోజనాలు, మంజూరు కావాల్సిన నిధుల గురించి ప్రధాని మోదీకి వివరించినట్లుగా తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వివరించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులను గత ప్రభుత్వం తీసుకురాలేకపోయిందని భట్టి చెప్పారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంగళవారం ప్రధాని మోదీని కలిశారు. అరగంట సేపు వీరి భేటీ సాగింది. ఈ భేటీ తర్వాత మిగతా 2లో..




# నేడే సింగరేణి ఎన్నికలు

- ఉదయం 7 నుంచి సాయంత్రం 5 వరకు పోలింగ్
- 11 ఏరియాల్లో 84 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

నేటి ఫోకస్ న్యూస్, కొత్తగూడెం-డిసెంబ్26:

తెలంగాణలో సింగరేణి ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. బుధవారం జరిగే ఎన్నికలకు భాఈగా ఏర్పాట్లు చేశారు. సింగరేణి ప్రాంతంలోని 11 ఏరియాల్లో 84 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు జరుగుతాయి. 13 కార్మిక సంఘాలు పోటీ పడుతున్న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో... 39వేల మంది బొగ్గగని కార్మికులు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుంది. 650 మంది ఎన్నికల్లో విధుల్లో పాల్గొంటుంటే, మిగతా 2లో..

# దేశం విచ్ఛిన్నం..

- మోడీ, అమిత్‌షాల విధానాలు చేటు
- ఆదానీకి కట్టబెడుతున్న దేశ సంపద
- సిపిఐ 99వ వార్షికోత్సవంలో లెఫ్ట్ నేతల మండిపాటు



నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్26:

దేశాన్ని మోదీ ప్రభుత్వం విచ్ఛిన్నం చేస్తుంటే చూస్తూ ఊరుకోమని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ హెచ్చరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తున్నారు. మనుధర్మాన్ని అమలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఎన్నికల కమిషన్‌తో పాటు విచారణ సంస్థలను పెంపుడు కుక్కల్లా తయారు చేశారు. ఇండియా పేరు చూసి మోదీ ప్రభుత్వం భయపడుతోందన్నారు. మంగళవారం నాడు సీపీఐ కార్యాలయంలో సీపీఐ 99వ వ్యవస్థాపక దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. మిగతా 2లో..



నేటి ఫోకస్ న్యూస్
బుధవారం 27, డిసెంబర్ 2023

# నేడే సింగరేణి ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి..)

460 మంది పోలీసులు బందోబస్తు నిర్వహించారు. పోలింగ్ ముగిసిన వెంటనే ఓట్ల లెక్కింపు ఉంటుంది. 2021 అక్టోబరులో ఎన్నికలు జరగాల్సి ఉన్నా, ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం మొగ్గు చూపలేదు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కోర్టును ఆశ్రయించడంతో ఎన్నికలు జరుగుతున్నాయి. అక్టోబర్ 30న పోలింగ్ జరగాల్సి ఉన్నా, అసెంబ్లీ ఎన్నికల కారణంగా వాయిదా పడింది. ఈనెల 27న పోలింగ్ నిర్వహించాల్సిందేనని హైకోర్టు ఆదేశించడంతో ప్రస్తుతం ఎన్నికలు జగనున్నాయి. సింగరేణి పరిధిలో 24 భూగర్భ, 18 ఓపెన్ కాస్ట్ గనులు ఉన్నాయి. 1998 నుంచి కార్మిక సంఘం ఎన్నికలు జరుగుతున్నాయి. గుర్తింపు సంఘం కాలపరిమితి నాలుగు సంవత్సరాలు. సింగరేణి గుర్తింపు సంఘాల ఎన్నికల్లో 13 యూనియన్లు పోటీ పడుతున్నా, కాంగ్రెస్, సీపీఐ, బీఆర్ఎస్ అనుబంధ యూనియన్ల మధ్యే ఉండనుంది. బీఆర్ఎస్ అనుబంధ సంఘమైన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పోటీ చేయొద్దని కేసీఆర్ ఆదేశించారు. దీంతో ప్రచారం కూడా ఆశించిన స్థాయిలో చేయలేదు. గుర్తింపు సంఘానికి ముగ్గురు ముఖ్య నేతలు రాజీనామా చేశారు. తెలంగాణ ఉద్యమం సమయంలో సింగరేణిలో టీజీబీకేఎస్ బలపడింది. 2012, 2017 కార్మిక సంఘం ఎన్నికల్లో విజయం సాధించింది. 2017లో ఏకంగా టీజీబీకేఎస్ తొమ్మిది ఏరియాల్లో సత్తా చాటింది. ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ మందమర్రి, భూపాలపల్లి ఏరియాల్లోనే గెలుపొందింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో, ఈ ఎన్నికలపై ఆసక్తి పెంచింది. గత ఎన్నికల్లో పోటీ చేయని ఐఎన్‌టీయూసీ, మెజారిటీ ఏరియాలను గెలుపొందడానికి వ్యూహాలు అమలుచేస్తోంది. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలిగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యవహరిస్తున్నారు. ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షుడిగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఉన్నారు. ప్రస్తుతం సింగరేణి ఎన్నికలు పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారాయి. సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ పార్టీ వరాల జల్లు కురిపించింది. కార్మికులకు ఇంటి స్థలం, రూ.20 లక్షల వడ్డీ లేని రుణం ఇస్తామని ప్రకటించింది. కార్మికుల సమస్యల పరిష్కారానికి హైపవర్ కమిటీ వేస్తామని హామీ ఇచ్చింది. కారుణ్య నియామకాలు చేపడతామని, సింగరేణి దినోత్సవాన్ని సెలవుగా ప్రకటిస్తామని హామీ ఇచ్చింది. ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేస్తామని, కార్మికుల వైద్యానికి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మిస్తామని చెప్పింది. మహిళా కార్మికులు గని బయటే పని చేసే అవకాశం, కార్మికుల న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరిస్తామని వరాలిచ్చింది అధికార కాంగ్రెస్ పార్టీ. సింగరేణి గనులు ఉన్న ప్రాంతాల్లో ఒక్క చోట తప్ప అన్ని చోట్లా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలే విజయం సాధించారు.

## ప్రధానిని కలిసిన సిఎం రేవంత్

- డిప్యూటి భట్టితో కలసి ప్రధానితో భేటీ
- రాష్ట్రానికి సంబంధించి పలు అంశాలు వెల్లడి
- నిధులు విడుదల చేసి ఆదుకోవాలని వినతి
- సానుకూలంగా స్పందించిన ప్రధాని మోడీ

**నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ-డిసెంబర్26:** తెలంగాణ అభివృద్ధికి సహకరించాల్సిందిగా ప్రధాని మోడీని సిఎం ఏవంత్ రెడ్డి కోరారు. నిధులు విడుదల చేసి ఆదుకోవాలని అన్నారు. ఈ మేరకు డిప్యూటి సిఎం భట్టి విక్రమార్కతో కలసి ఆయన ఢిల్లీలో ప్రధానిని ఆమన నివాసంలో కలుసుకుని వినతిపత్రం సర్పించాఉ. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరువాత తొలిసారి ముఖ్యమంత్రి హోదాలో ప్రధాని మోదీని రేవంత్ రెడ్డి కలిశారు. ఆయనతో పాటు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కూడా ఉన్నారు. తెలంగాణ సంక్షేమం, అభివృద్ధిని పరుగులు పెట్టించేందుకు ఇప్పటికే కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా పలు సంక్షేమ పథకాలను కూడా ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఇక కేంద్రం నుంచి రావల్సిన నిధులు, పాత బకాయిలు, పెండింగ్ లో ఉన్న బిల్లులపై చర్చించారు. రేవంత్ రెడ్డి చెప్పిన వాటిని తప్పకుండా అమలు చేస్తామని మోదీ హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. విభజన హామీకి సంబంధించిన పెండింగ్ నిధులు, పెండింగ్ ప్రాజెక్టుల మంజూరు కోసం కేంద్రాన్ని అభ్యర్థించారు. రాష్ట్ర పురోగతికి అవసరమైన విన్నపాల జాబితా పట్టుకుని రేవంత్, విక్రమార్క ఢిల్లీకి వెళ్లారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు రాష్ట్రానికి రావాల్సిన వివిధ రకాల గ్రాంట్లు, పెండింగ్ నిధుల గురించి ప్రస్తావించినట్లు తెలుస్తోంది. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి పథకం కింద రాష్ట్రానికి నిధులు రావాల్సి ఉంది. ఈ పథకం కింద హైదరాబాద్ మినహా అప్పటి ఉమ్మడి తొమ్మిది జిల్లాలకు 50 కోట్ల చొప్పున 450 కోట్లు రావాల్సి ఉంది. గత మూడేళ్లకు సంబంధించి 1,350 కోట్ల రూపాయల గ్రాంటు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని విడుదల చేయాలని ప్రధాని మోదీని, సీఎం రేవంత్ కోరినట్లు తెలుస్తోంది. అలాగే కృష్ణా జలాల పంపకాలపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం. ఎందుకంటే తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగుతున్న క్రమంలో అటు ఏపీ, ఇటు తెలంగాణ పోలీసులు నాగార్జున సాగర్ ప్రాజెక్టు వద్ద భారీగా మొహించారు. ఏపీ పరిధిలో ఉన్న గేట్లకు కంచె ఏర్పాటు చేశారు. తమ నీళ్లను తాము వినియోగించుకుంటున్నామని చెప్పారు అక్కడి ఇరిగేషన్ అధికారులు. ఈ క్రమంలో రేవంత్ రెడ్డి స్పందిస్తూ రాబోయేది తమ ప్రభుత్వం అని నీటి పంపకాలపై ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారుల తో కూర్చొని చర్చించుకుంటామన్నారు.

## దేశంలో విజృంభిస్తున్న కొత్త వైరస్

- దేశవ్యాప్తంగా 412 పాజిటివ్ కేసులు నమోదు
- తాజాగా ముగ్గురు మృతి

**న్యూఢిల్లీ,డిసెంబ్26:** దేశంలో కరోనా వైరస్ మళ్లీ విజృంభిస్తోంది. రోజు రోజుకు పెరుగుతున్న కేసులు కలవరపెడుతున్నాయి. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 412 పాజిటివ్ కేసులు నమోదు కాగా.. ముగ్గురు మృతి చెందడం కలకలం రేపుతోంది. ఇప్పటి వరకు భారత్‌లో 4170 యాక్టీవ్ కేసులు నమోదయ్యాయి. కర్ణాటకలో ముగ్గురు మృతి చెందారు. ప్రస్తుతం తెలంగాణలో 55, ఏపీలో 29 యక్టీవ్ కేసులు ఉన్నట్లు సమాచారం. కరోనా కొత్త సబ్-వేరియంట్ 'జేఎన్.1' వేగంగా విస్తరిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్, కేరళలో కేసులు పెరుగుతున్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో కేంద్రం అన్ని రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. ఆర్టీపీసీఆర్ పరీక్షలను పెంచాలని ఆదేశించింది. మంగళవారం కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి అధ్యక్షతన మహమ్మారి కట్టడికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశ నిర్దేశం చేయనున్నారు. కాగా దేశంలో రోజు రోజుకు కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో నైట్ కర్ఫ్యూ తప్పదా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరో వైపు న్యూ ఇయర్ వేడుకలపై కరోనా ఆంక్షల ప్రభావం పడనుందన్న వార్తలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా కరోనా ప్రభావిత ప్రాంతాల్లో వైరస్ ఉధృతి తగ్గకపోతే ఆయా రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ఆంక్షలు అమలు చేసే అవకాశముంది.దేశంలో ఇప్పటి వరకు కరోనా కొత్త సబ్-వేరియంట్ 'జేఎన్.1' కేసులు 64 నమోదయ్యాయని కేంద్ర ఆరోగ్య శాఖ సోమవారం వెల్లడించింది. వీటిలో అత్యధికంగా గోవాలో 34 కేసులు వెలుగుచూశాయి. మహారాష్ట్రలో 9, కర్ణాటక 8, కేరళ 6, తమిళనాడు 4, తెలంగాణలో 2 కేసులు నమోదయ్యాయి. దేశవ్యాప్తంగా సోమవారం మరో 628 కరోనా కేసులు వెలుగుచూడగా మొత్తం క్రియాశీల కేసుల సంఖ్య 4,504కు చేరింది. కాగా, జేఎన్.1 వేరియంట్ సోకినవారిలో స్వల్ప లక్షణాలు మాత్రమే కనిపిస్తున్నాయని వైద్యులు వివరిస్తున్నారు. కేరళలో కొన్ని రోజుల క్రితం జేఎన్.1 తొలి కేసు బయటపడింది. 79 ఏళ్ల మహిళకు సోకిందని, ఆమె ఇంట్లోనే ఉండి పూర్తిగా కోలుకున్నారని పేర్కొన్నారు.

# తెలంగాణకు నిధులివ్వండి



(మొదటి పేజీ తరువాయి..)

సాయంత్రం ఢిల్లీలో రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ప్రధానితో జరిగిన సమావేశ వివరాలను భట్టి విక్రమార్క మీడియాకు వివరించారు. అలాగే హైదరాబాద్ కు ఐటీఐఆర్, వెనుబడిన ప్రాంతాలకు ప్రత్యేక నిధులు, స్టీల్ ప్లాంట్, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఐఐఎం, సైనిక్ స్కూల్ వంటివాటిని మంజూరు చేయాలని ప్రధానిని కోరినట్లుగా భట్టి విక్రమార్క వివరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి సంబంధించిన వివరాలను ప్రధానికి వివరించినట్లు చెప్పారు. తెలంగాణ ప్రయోజనాలను కాపాడడం కోసం తొలిసారి ప్రధాని మోదీని కలిశామని, తమ వినతులపై ప్రధాని సానుకూలంగా స్పందించారని భట్టి విక్రమార్క వివరించారు. బీఆర్ఎస్ చేసిన అప్పుల నుంచి బయట పడడం కోసం పెండింగ్‌లో ఉన్న నిధులను ఇవ్వాలని కోరినట్లు వెల్లడించారు. నీళ్లు- నిధులు - నియామకాల విషయంలో గత రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేసిందని అన్నారు. పదేళ్లు పాలన చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థల్ని నాశనం చేసిందని ఆరోపించారు. ఆ లోటు నుంచి భర్తీ అవడం కోసం వెంటనే కేంద్రం నుంచి గ్రాంట్లను విడుదల చేయాలని ప్రధానిని కోరినట్లు భట్టి చెప్పారు. విభజన చట్టం ప్రకారం తెలంగాణ హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఉంని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రధానిని కలిశామని చెప్పారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం.. కొట్లాడి తెలంగాణ తెచ్చుకున్నామన్నారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుపై చర్చించామని తెలిపారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుచేయాలని కోరామన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. విభజన చట్టం ప్రకారం ఒక మేజర్ ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా ఇవ్వాలని ప్రధానిని అడిగామని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుకు మంజూరు చేయాలని కోరామన్నారు. తెలంగాణకు ఐఐఎం సైనిక్ స్కూల్ మంజూరు చేయాలని అడిగామని చెప్పారు. బిఆర్ఎస్ నేతల ఆర్థిక అరాచకత్వంతో ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం అయిందన్నారు. అప్పుల్లో కూరుకున్న తెలంగాణకు.. ఆర్థిక సాయం చేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీకి విజ్ఞప్తి చేవామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# పారిశ్రామికాభివృద్ధిని కొనసాగిస్తాం

(మొదటి పేజీ తరువాయి..)

కూడా అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందిస్తామని సీఎం హామీ ఇచ్చారు. తెలంగాణ సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డిని ఫాక్స్‌కాన్ ప్రతినిధులు మంగళవారం కలిశారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సీఎస్ శాంతి కుమారి ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఫాక్స్‌కాన్ కు చెందిన హాన్ హాయ్ ప్రెసిషన్ ఇండస్ట్రీస్ ప్రతినిధి వీలీ నేతృత్వంలోని ప్రతినిధి బృందంతో పలు అంశాలపై చర్చించారు. కొంగర కలాన్ ఉత్పాదక కేంద్రం నిర్వహణకు అవసరమైన సహాయ సహకారాలను అందిస్తామని సీఎం హామీనిచ్చారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల ఆకాంక్షలను కాపాడే భాధ్యత కొత్తగా ఏర్పడిన తమ ప్రభుత్వంపై ఉందన్నారు. అన్ని వర్గాలకు స్నేహపూర్వకంగా ఉండే విధానాన్ని అవలంబిస్తున్నామని.. పారిశ్రామిక వేత్తలకు కూడా పూర్తి సహాయ, సహకారాలందిస్తామని అన్నారు. పరిశ్రమల అభివృద్ధి, ఏర్పాటుకు కావాల్సిన అనుమతులు సులభంగా అందించడం తోపాటు, మౌలిక సదుపాయాలను కల్పిస్తామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా దేశంలోనే అగ్రగామిగా ఉంచేందుకు కావాల్సిన అన్ని చర్యలను తీసుకుంటామని తెలియజేసారు. కాగా.. లక్ష ఉద్యోగాలను కల్పిస్తామనే హామీతో ఫాక్స్‌కాన్ గ్రూప్ మార్చ్ 2023లో తెలంగాణ ప్రభుత్వంతో అవగాహనా ఒప్పందం చేసుకుంది. మొదటి దశలో అంటే వచ్చే రెండేళ్లలో 25 వేల ఉద్యోగాలను ఫాక్స్‌కాన్ సంస్థ కల్పించనుంది. ఫాక్స్ కాన్ సంస్థ ఆపిల్ ఐఫోన్లను ప్రధానంగా తయారుచేస్తుంది. చైనా, వియత్నాం, థాయ్లాండ్, మలేషియా, అమెరికా, యూరప్, భారత్ సహా 24 దేశాలలో ఫాక్సాకాన్ సంస్థ కార్యకలాపాలు సాగిస్తున్నది. మన దేశంలో ఏపీ (శ్రీ సిటి), తమిళనాడు (శ్రీ పెరంబుదూర్), తెలంగాణ (కొంగర కలాన్), కర్ణాటక (బెంగళూరు సమీపంలో) సంస్థ పనిచేస్తున్నది. ఫాక్స్ కాన్ సంస్థ ఎలక్ట్రానిక్స్ పరికరాలు, ఉపకరణాలు తయారుచేసే వ్యవస్థలను ఏర్పాటు చేయడం ద్వారా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలను సృష్టించనుంది.

# దేశం విచ్ఛిన్నం..

(మొదటి పేజీ తరువాయి..)

ఈ కార్యక్రమంలో కూనంనేని సాంబశివరావు, నారాయణ, చాడా వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ... బీజేపీ ప్రమాదకర సిద్దాంతాలతో, ఆలోచనలతో దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నం చేస్తోంది. అయోధ్య రామమందిరానికి నాంది పలికింది ఎల్కే అద్వానీ.. కానీ అదే ఆద్వానిని రామ మందిర ప్రారొంభోత్సవానికి రావొద్దని చెప్పారు. బీజేపీ మోస్ట్ క్రిమినల్ గవర్నమెంట్. క్రిమినల్ గ్యాంగ్, మోదీ, అమిత్ షా, క్రిమినల్ గ్యాంగ్ దేశాన్ని పరిపాలిస్తోంది. దేశ సంపదను ఆదానీ చేతికి అప్పగించారు. లెఫ్ట్ వింగ్ ప్రమాదకరమని చెబుతున్నారు. ఉప చట్టాలను మరింత ప్రమాదకరనీగా తయారుచేస్తున్నారు. దేశానికి రైట్ వింగ్ ప్రమాదకరమా..? లెఫ్ట్ వింగ్ ప్రమాదకరమా అనేది తెల్సుకోవాల్సిన అవసరం ఉందని నారాయణ తెలిపారు. విద్యా వ్యవస్థను పూర్తిగా కాషాయ మయం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే పార్లమెంట్‌పై దాడి జరిగింది. దాడి చేసిన వారికి బీజేపీ ఎంపీ పాసులు ఎట్లా ఇచ్చారు..? పాసులిచ్చిన బీజేపీ ఎంపీపై చర్యలు తీసుకోకుండా నిరసన తెలిపిన సభ్యులను సస్పెండ్ చేశారు. పై స్థాయిలో బిల్లులను అమోదించు కోవడానికి పార్లమెంట్‌పై దాడికి ఎ÷-లాన్ చేసుకున్నారు. దేశాన్ని కాపాడుకోవాలంటే రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి. రాజ్యాంగాన్ని ధ్వంసం చేసి మోదీ ప్రజాస్వామ్యాన్ని తెచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారు.. కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వ కార్డు ప్రపంచంలో ఎక్కడికెళ్లినా గుర్తింపు ఉంటుందని నారాయణ పేర్కొన్నారు. 1917కు ముందు విశ్వంలో ఒకే గ్లోబ్ ఉండేది. 1917 సోవియట్ విప్లవం వచ్చిన తర్వాత విశ్వంలో ఒక ఎర్ర చుక్క పొడిచింది. సోవియట్ విప్లవం ఒక గుణాత్మకమైన మార్పు. బ్రిటిష్ దొరలను తరమాలని అనుకున్నారు తప్ప ఎలాంటి స్వాతంత్య్రం కావాలని ఎవరు అనుకోలేదు. దేశంలో కమ్యూనిస్ట్ పార్టీ ఆవిర్భవించిన తర్వాతే స్పష్టమైన స్వాతంత్య్ర రాజ్యాంగ దేశం ఏర్పడింది. వారసత్వ ఉద్యమం స్ఫూర్తి కమ్యూనిస్టులకు మాత్రమే ఉంది. దేశ స్వాతంత్య్రంలో కమ్యూనిస్ట్ పార్టీ వేలాదిమంది అమరవీరులను పోగొట్టుకుంది. స్వాతంత్య పోరాటంలో బీజేపీ పార్టీ పాత్ర లేదు. కులాలు, మతాల పేరు మీద దేశం విచ్ఛిన్నం అయ్యే ప్రమాదం ఉంది. ఈరోజు దేశం విచ్ఛిన్ననీ చేసేందుకు విభజించు పాలించు అనే పద్ధతిలో పాలక గణాలు, ప్రభుత్వాలు ఉన్నాయి. దేశం ఐక్యంగా ఉండాలి. భిన్నత్వంలో ఏకత్వంలా దేశం బలంగా ఉండాలి. దున్నే వాడికి భూమి కావాలనే ఉద్యమం నుంచి సాయుధ పోరాటంతో వరకు దేశంలో కమ్యూనిస్ట్ పార్టీ అనేక నిర్బంధాలను ఎదుర్కొన్నదని నారాయణ తెలిపారు. విశ్వం ఉన్నంత వరకు ఎర్ర జెండా ఉంటుందని సీపీఐ తెలంగాణ కార్యదర్శి, భద్రాద్రి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు భారత కమ్యూనిస్ట్ పార్టీ 99వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కమ్యూనిస్ట్ మేనిఫెస్టో ప్రకటించుకున్న రోజు అనేక బలిదానాలను, అనేక త్యాగాలను ఎదుర్కొని 99 ఏళ్లుగా ముందుకు నడుస్తున్నానీ. 1849 కార్ల్‌మార్క్ కమ్యూనిస్ట్ మేనిఫెస్టో రూపొందించారని కూనంనేని సాంబశివరావు తెలిపారు. రష్యా విప్లవం ప్రపంచానికి ఒక మార్గదర్శకాన్ని ఇచ్చింది. బలం ఉన్నోడిదే రాజ్యం కాదు.. శ్రమ పడ్డోడిదే రాజ్యమని కార్ల్‌మార్క్ నూతన మార్గాన్ని సూచించారు. ఆ పునాదుల మీదే భారతంలో సీపీఐ ఉద్భవించింది. కమ్యూనిస్ట్ పార్టీ ఉద్భవించిన తర్వాతే అనేక చట్టాలు, సంక్షేమ పథకాలు పుట్టుకొచ్చాయి. దేశంలో ఔట్ సోర్సింగ్ పేరుతో కార్మికుల శ్రమను దోచుకుంటున్నారు. కోట్లాది మంది పేదరికంతో దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నారు. పాలకుల ప్యారమీటర్స్ పేపర్ల వరకే పరిమితమవుతున్నాయి. ఎర్రజెండా పార్టీ నుంచి ఒక్క ఎమ్మెల్యేని తెలంగాణలో గెలిచాను. రోజుకొక పార్టీ మారే హీనులు కమ్యూనిస్టుల పార్టీలపై అడ్డగోలుగా విమర్శలు చేస్తున్నారు. 99 ఏళ్లలోకి అడుగు పెట్టాం. ఏడాది పాటు కమ్యూనిస్ట్ ఉత్సవాలు జరుకుంటామని కూనంనేని సాంబశివరావు ప్రకటించారు.

## ఉస్మానియాలో మృతి చెందిన వారికి కోవిడ్

**హైదరాబాద్,డిసెంబర్26:** దాదాపు మూడేళ్లు ప్రపంచాన్ని ముప్పుతిప్పలు పెట్టిన కరోనా వైరస్ మరోసారి చాపకింద నీరులా విస్తరిస్తుంది. భారత్‌తోపాటు తెలంగాణలోనూ మళ్లీ కోవిడ్ కలవరం రేపుతోంది. రోజురోజుకు పాజిటివ్ కేసులు పెరుగుతున్నాయి. దేశంలో గత 24 గంటల్లో 412 మంది కోవిడ్ బారిన పడగా.. ముగ్గురు మరణించారు. ప్రస్తుతం 4,170 యాక్టివ్ కేసులు ఉన్నాయి. తాజాగా తెలంగాణలో ఈ ఏడాది తొలి కరోనా మరణం సంభవించింది. ఉస్మానియా ఆసుపత్రిలో కోవిడ్‌తో ఇద్దరురోగులు ప్రాణాలు విడిచారు. మరో ఇద్దరు జూనియర్ డాక్టర్లకు సైతం పాజిటివ్‌గా తేలింది. అనారోగ్య సంబంధిత వ్యాధిలతో ఇద్దరు వ్యక్తులు ఆసుపత్రిలో చేరగా.. సమస్య తీవ్రం కావడంతో ఇద్దరురోగులు మరణించారు.. మృతులకు కరోనా పరీక్షలు నిర్వహించగా పాజిటివ్‌గా వైద్యులు నిర్ధారించారు. మృతులను 60 ఏళ్ల వ్యక్తితోపాటు 40 ఏళ్ల వ్యక్తిగా తెలిపారు.

## భారత వాణిజ్య నౌకలపై దాడిని ఉపేక్షించం

(మొదటి పేజీ తరువాయి..)

రూపొందించిన యుద్ధనౌక 'ఐఎన్ఎస్ ఇంఫాల్ ను ముంబయి వేదికగా నౌకాదళంలో ప్రవేశపెట్టిన సందర్భంగా మంత్రి ఈమేరకు మాట్లాడారు. భారత్‌కు వస్తున్న వాణిజ్య నౌకలపై వరుస డ్రోన్ దాడులు జరుగుతుండటంపై రాజ్‌నాథ్ సింగ్ సీరియస్ అయ్యారు. దాడులకు పాల్పడిన వారిని సముద్రంలో దాక్కునా వేటాడి మరీ పట్టుకుంటామని, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాణిజ్య నౌకలు ఎంవీ కెమ్ ఫ్లూటో , ఎంవీ సాయి బాబా లపై ఇటీవల జరిగిన దాడులను భారత ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని చెప్పారు. సముద్ర జలాల్లో గస్తీని ముమ్మరం చేసినట్టు తెలిపారు. ఈ నెల 23న గుజరాత్ తీరంలోని అరేబియా సముద్రంలో ప్రయాణిస్తున్న వాణిజ్య నౌక 'ఎంపీ కెమ్ ఫ్లూటో'పై డ్రోన్ దాడి జరగడం సంచలనమైంది. 21 మంది భారత నౌకా సిబ్బందితో ఉన్న ఈ నౌక పోర్‌బందర్‌కు 217 నాటికల్ మైల్స్ దూరంలో ఆగిపోవడంతో భారత నౌకాదళం వెంటనే సహాయక కార్యక్రమాలు చేపట్టింది. ఐసీజీఎస్ విక్రమ్ రక్షణలో ఆ నౌకను ముంబై పోర్టుకు చేరింది. ఈ దాడి ఇరాక్ భూభాగం నుంచి జరిగిందని అమెరికా రక్షణ శాఖకు చెందిన పెంటగాన్ సంచలన ప్రకటన చేయగా, దీనిని ఇరాక్ ఖండించిది. దీనికి ముందు ఎంవీ సాయిబాబా వాణిజ్య నౌకపై కూడా దాడి జరిగింది. కాగా, మర్చెంట్ షిప్‌లపై కౌంటర్ పైరసీ, డ్రోన్ దాడులను తిప్పికొట్టేందుకు నాలుగు డిస్ట్రాయర్లను మోహరించినట్టు నేవీ చీఫ్ అడ్మిరల్ ఆర్.రవికుమార్ తెలిపారు. గుజరాత్ తీరానికి సమీపంలో అరేబియా సముద్రంలో ప్రయాణిస్తోన్న వాణిజ్య నౌక 'ఎంపీ కెమ్ ఫ్లూటో'పై డిసెంబర్ 23న డ్రోన్ దాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై సమాచారం అందుకున్న భారత నౌకాదళం వెంటనే రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టింది. 'ఐసీజీఎస్ విక్రమ్' రక్షణలో ఆ వాణిజ్య నౌక ముంబయి పోర్టు ప్రాంతానికి చేరుకుంది. ఈ దాడి ఇరాన్ భూభాగంపై నుంచే జరిగిందని అమెరికా రక్షణశాఖకు చెందిన పెంటగాన్ వెల్లడించింది. అయితే, అమెరికా ఆరోపణను ఇరాన్ ఖండించింది. అంతకుముందు 'ఎంవీ సాయిబాబా'పైనా దాడి జరిగింది. ఈ పరిణామాల నడుమ భారత హెచ్చరికలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.




## వెహికల్ చలాన్లపై భారీ రాయితీ

(మొదటి పేజీ తరువాయి..)

చెల్లించకుండా పెండింగ్ ఉన్నాయి.. కోవిడ్ కారణంగా వెహికల్స్ ఓనర్స్ పెండింగ్ చలాన్లు చెల్లించపోయారు. కొన్ని వెహికల్స్ పై వాటి వ్యాల్యూ కంటే ఎక్కువ మొత్తం లో చలాన్లు ఉన్నాయి. ఈ క్రమంలో హైదరాబాద్ పరిధిలోని మూడు కమిషనరేట్లతోపాటు తెలంగాణ వ్యాప్తంగా వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్లపై రాయితీని ప్రకటించింది. టూవీలర్స్,త్రీ వీలర్స్ పై 80 శాతం, టీఎస్ ఆర్టీసీ బస్సులపై 90 శాతం, 60 శాతం లైట్ వెయిట్ లేదా హెవీ వెయిట్ మోటార్ వెహికల్స్, కార్లపై 60 శాతం రాయితీని ప్రభుత్వం ప్రకటించింది. టూవీలర్స్, త్రీ వీలర్స్ 80 శాతం, టీఎస్పై ఆర్టీసీ బస్సులపై 90 శాతం, లైట్ వెయిట్ వెహికల్స్ , హెవీ వెయిట్ వెహికల్స్, కార్లపై 60 శాతం రాయితీని ప్రకటించాఉ.

## తెలంగాణలో ఎంపి ఎన్నికలపై బిజెపి నజర్..

(మొదటి పేజీ తరువాయి..)

28న తెలంగాణకు వస్తున్నారు.

తెలంగాణలో మెజారిటీ స్థానాల్లో గెలుస్తామని, ప్రధాని మోదీ నేతృత్వంలో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి కొలువుతీరుతుందని కమలనాథులంటున్నారు. సార్వత్రిక ఎన్నికలకు గడువు సమీపిస్తున్న వేళ తెలంగాణపై భారతీయ జనతా పార్టీ ఫోకస్ చేసింది. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో ఎనిమిది సీట్లు గెలవడంతో పాటు ఓట్ షేర్ కూడా గణనీయంగా పెరగడంతో పార్టీ వర్గాల్లో జోష్ నెలకొంది. ఇదే దూకుడును పార్లమెంట్ ఎన్నికల్లోనూ కొనసాగించాలని యోచిస్తోంది. గత లోక్‌సభ ఎన్నికల్లో 4 సీట్లు గెలుచుకున్న బీజేపీ ఈసారి పదికి పైగా స్థానాలపై గురిపెట్టింది. ఇందులో భాగంగా ముందస్తుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకుంటోంది. అభ్యర్థుల ఎంపికతో పాటు క్యాడర్‌కు మార్గ నిర్దేశం చేసేందుకు స్వయంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా రంగంలోకి దిగుతున్నారు. ఈ నెల 28న అమిత్ షా హైదరాబాద్ వస్తున్నారు. రంగారెడ్డి జిల్లా కొంగర్‌కలాన్‌లో పార్టీ మండల స్థాయి అధ్యక్షులు, ఆపై స్థాయి నేతలతో సమావేశమవుతారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై రాష్ట్ర నాయకత్వంతో చర్చిస్తారు. జనవరి 22న అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవం, రాములోరి విగ్రహ ప్రాణప్రతిష్ఠ తర్వాత తెలంగాణలో బీజేపీకి మరింత సానుకూలత ఏర్పడుతోందని కమలనాథులు అంచనావేస్తున్నారు.

# పారిశ్రామికాభివృద్ధిని కొనసాగిస్తాం

◆ ఫాక్స్‌కాన్ ప్రతినిధులకు సీఎం రేవంత్ హామీ

హైదరాబాద్,డిసెంబర్26 :

తెలంగాణ రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అభివృద్ధిలో రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా నిలబెడతామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తామని.. ఫాక్స్‌కాన్ సంస్థ తెలంగాణలో చేపట్టబోయే భవిష్యత్ ప్రాజెక్టులకు కూడా అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందిస్తామని సీఎం హామీ ఇచ్చారు. తెలంగాణ సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డిని ఫాక్స్‌కాన్ ప్రతినిధులు మంగళవారం కలిశారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సీఎస్ శాంతి కుమారి ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఫాక్స్‌కాన్ కు చెందిన హాన్ హాయ్ ప్రెసిషన్ ఇండస్ట్రీస్ ప్రతినిధి వీలీ నేతృత్వంలోని ప్రతినిధి బృందంతో పలు అంశాలపై చర్చించారు. కొంగర కలాన్ ఉత్పాదక కేంద్రం నిర్వహణకు



అవసరమైన సహాయ సహకారాలను అందిస్తామని సీఎం హామీనిచ్చారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల ఆకాంక్షలను కాపాడే భాధ్యత కొత్తగా ఏర్పడిన తమ ప్రభుత్వంపై ఉందన్నారు. అన్ని వర్గాలకు స్నేహపూర్వకంగా ఉండే విధానాన్ని అవలంబిస్తున్నామని.. పారిశ్రామిక వేత్తలకు కూడా పూర్తి సహాయ, సహకారాలందిస్తామని అన్నారు. పరిశ్రమల అభివృద్ధి, ఏర్పాటుకు కావాల్సిన అనుమతులు సులభంగా అందించడం తోపాటు, మౌలిక సదుపాయాలను కల్పిస్తామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా దేశంలోనే అగ్రగామిగా ఉంచేందుకు కావాల్సిన అన్ని చర్యలను తీసుకుంటామని తెలియజేసారు. కాగా.. లక్ష ఉద్యోగాలను కల్పిస్తామనే హామీతో ఫాక్స్‌కాన్ గ్రూప్ మార్చ్ 2023లో తెలంగాణ ప్రభుత్వంతో అవగాహనా ఒప్పందం చేసుకుంది. మొదటి దశలో అంటే వచ్చే రెండేళ్లలో 25 వేల ఉద్యోగాలను ఫాక్స్‌కాన్ సంస్థ కల్పించనుంది. ఫాక్స్ కాన్ సంస్థ ఆపిల్ ఐఫోన్లను ప్రధానంగా తయారుచేస్తుంది. చైనా, వియత్నాం, థాయ్లాండ్, మలేషియా, అమెరికా, యూరప్, భారత్ సహా 24 దేశాలలో ఫాక్సాకాన్ సంస్థ కార్యకలాపాలు సాగిస్తున్నది. మన దేశంలో ఏపీ (శ్రీ సిటి), తమిళనాడు (శ్రీ పెరంబుదూర్), తెలంగాణ (కొంగర కలాన్), కర్ణాటక (బెంగళూరు సమీపంలో) సంస్థ పనిచేస్తున్నది. ఫాక్స్ కాన్ సంస్థ ఎలక్ట్రానిక్స్ పరికరాలు, ఉపకరణాలు తయారుచేసే వ్యవస్థలను ఏర్పాటు చేయడం ద్వారా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలను సృష్టించనుంది.

## జిల్లాలో తగ్గిన క్రైమ్ ఏటు

◆ ఎస్పీ ఆహుల్ హెగ్డే వెల్లడి

సూర్యాపేట,డిసెంబర్26 :

జిల్లాలో 2022తో పోలిస్తే 2023లో నేరాలు తగ్గాయని ఎస్పీ రాహుల్ హెగ్డే చెప్పారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో యాన్యువల్ క్రైమ్ రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుడు 7100 కేసులు నమోదు కాగా.. ఈ ఏడాది 7123 కేసులు నమోదయ్యాయని తెలిపారు. మహిళలకు సబంధించి 307 వేధింపుల కేసులు, 55 కేసులు అత్యాచారం , 380 మిస్సింగ్ కేసులు నమోదయ్యాయన్నారు. మిస్సింగ్ కేసుల్లో 343 ట్రెస్ చేశామని చెప్పారు. 2022లో 90 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదవగా.. ఈయేడు 62 నమోదయ్యాయని వెల్లడించారు. 2022లో 502 ప్రమాదాల్లో 252 మంది మరణించగా 2023లో 514 ప్రమాదాల్లో 231 మంది మరణించారని, 471 మందికి గాయాల యినట్లు ఎస్పీ తెలిపారు. గతేడాది 421 చోరీలు జరగగా ఈ ఏడాది 352 దొంగతనం కేసులు నమోదయ్యాయని, చోరీకి గురైన రూ. 3.63 కోట్ల సొత్తులో రూ. 1.95 కోట్లు రికవరీ చేశామని తెలిపారు. గతేడాది 26 హత్య కేసులు నమోదవగా ఈ ఏడాది 22 హత్య కేసులు నమోదు అయినట్లు పేర్కొన్నారు.71 రేప్ కేసులు, 56 హత్యాయత్నం కేసులు నమోదు అయినట్లు తెలిపారు. పోక్సో కింద గతేడాది122 కేసులు నమోదవగా ఈ ఏడాది 93 కేసులు నమోదయ్యాయన్నారు. జిల్లాలో డయల్100కు ఏడాది 33,026 మంది ఫిర్యాదు చేశారని, గత ఏడాదితో పోలిస్తే 49 శాతం కాల్స్ పెరిగాయన్నారు. తీవ్ర నేరాలకు సంబంధించి నిరుడితో పోల్చితే 23 శాతం క్రైమ్ రేట్ తగ్గిందన్నారు. ఈ ఏడాది 55 కేసుల్లో 79 మంది నేరస్తులకు జైలు శిక్షలు పడ్డాయని, వీరిలో ఆరుగురు నేరస్తులకు జీవితఖైదీ, బాలలపై లైంగిక నేరాలకు పాల్పడ్డ ముగ్గురికి 20 ఏళ్ల జైలు శిక్ష పడ్డట్లు తెలిపారు. వివిధ కేసుల్లో 12 మందికి 10 ఏళ్లకు పైబడి, 15 మందికి 5 ఏళ్లకు పైబడి జైలు శిక్షలు పడ్డాయన్నారు. 770 సైబర్ క్రైమ్ పిర్యాదుల్లో సైబర్ మోసగాళ్లు రూ. 4.7 కోట్లు దొంగలించగా రూ. 2.60 కోట్ల నగదు ఫ్రీజ్ చేశామన్నారు. గంజాయి అక్రమ రవాణా చేస్తున్న 56 మందిపై 23 కేసులు నమోదు చేసి 605 కేజీల గంజాయి సీజ్ చేసి ఒకరిపై పీడీ యాక్ట్ నమోదు చేశామన్నారు. అక్రమ ఇసుక రవాణా చేస్తున్న 176 కేసులు నమోదు చేసి 214 వాహనాలు సీజ్ చేసి 226 మందిని అరెస్ట్ చేశామన్నారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్న వారిలో 68 కేసులు నమోదు చేసి 1020 క్వింటాల బియ్యం సీజ్ చేసి 110 మందిని అరెస్ట్ చేశామన్నారు.



## వెహికల్ చలాన్లపై రాయితీ

◆ అమల్లోకి తెస్తూ ప్రభుత్వం జీవో జారీ

హైదరాబాద్,డిసెంబర్26 :

వాహనదారులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. పెండింగ్ చలాన్లపై రాయితీ ఇస్తామని ఇటీవల ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి.. అనుకున్నట్లుగానే పెండింగ్ చలాన్ల రాయితీపై జీవో విడుదల చేశారు. మంగళవారం నుంచే పెండింగ్ చలాన్లపై రాయితీ వర్తిస్తుందని జీవోలో తెలిపారు. ఇటీవల కాలంలో పెండింగ్ చలాన్లు పెద్ద సంఖ్య చెల్లించకుండా పెండింగ్ ఉన్నాయి.. కోవిడ్ కారణంగా వెహికల్స్ ఓనర్స్ పెండింగ్ చలాన్లు చెల్లించపోయారు. కొన్ని వెహికల్స్ పై వాటి వ్యాల్యూ కంటే ఎక్కువ మొత్తం లో చలాన్లు ఉన్నాయి. ఈ క్రమంలో హైదరాబాద్ పరిధిలోని మూడు కమిషనరేట్లతోపాటు తెలంగాణ వ్యాప్తంగా వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్లపై రాయితీని ప్రకటించింది. టూవీలర్స్,త్రీ వీలర్స్ పై 80 శాతం, టీఎస్ ఆర్టీసీ బస్సులపై 90 శాతం, 60 శాతం లైట్ వెయిట్ లేదా హెవీ వెయిట్ మోటార్ వెహికల్స్, కార్లపై 60 శాతం రాయితీని ప్రభుత్వం ప్రకటించింది. టూవీలర్స్, త్రీ వీలర్స్ 80 శాతం, టీఎస్పై ఆర్టీసీ బస్సులపై 90 శాతం, లైట్ వెయిట్ వెహికల్స్ , హెవీ వెయిట్ వెహికల్స్, కార్లపై 60 శాతం రాయితీని ప్రకటించాఉ.

## వారిద్దరూ చెమట కక్కి సంపాదించారా

◆ అప్పులు తీర్చాలంటే ప్రజలు స్వేదం చిందించాలి

◆ బిఆర్ఎస్ స్వేదపత్రంపై భట్టి విమర్శలు

హైదరాబాద్,డిసెంబర్26 :

ప్రభుత్వ శ్వేత పత్రానికి కౌంటర్ పేరిట.. బీఆర్ఎస్ స్వేద పత్రం రిలీజ్ చేయడంపై తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఘాటు విమర్శలు చేశారు. బావ, బావ మరది చెమట కక్కి సంపాదించారా? అని కేటీఆర్, హరీష్‌రావులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఢిల్లీ పర్యటన ముందుకు ఆయన ఎయిర్‌పోర్ట్‌లో మీడియాతో మాట్లాడారు. 'ఏదో సాధించినట్లు బీఆర్ఎస్ స్వేద పత్రం అంటూ రిలీజ్ చేశారు. ఆ బావ, బావ మరిది వాళ్లేదో కష్టపడి చెమట చిందించి సంపాదించి నట్లు చెబుతున్నారు. తెలంగాణ ప్రజల చెమటతో వచ్చిన ఆదాయం అది. వాళ్లు చేసిన అప్పుల్ని తీర్చాలంటే తెలంగాణ ప్రజలు స్వేదం చిందించాలని భట్టి వ్యాఖ్యాంచారు. ఎన్నికల ప్రచార సమయంలో రాహుల్ గాంధీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బీఆర్ఎస్ నేతలు తిన్నవన్నీ కక్కిస్తామని అన్నారు. అది జరిగి తీరుతుంది. జ్యుడీషియల్ ఎంక్వైరీ కూడా త్వరలోనే ప్రారంభం అవుతుందని అన్నారాయన. సీఎం రేవంత్‌రెడ్డితోపాటు భట్టి ఢిల్లీ పర్యటనలో పాల్గొంటారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన బకాయిలపై పలువురు కేంద్ర మంత్రులతో చర్చించే అవకాశాలు కనిపిస్తున్నాయి. అలాగే.. ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అనంతరం.. కాంగ్రెస్ అగ్రనేతల్ని ఈ ఇద్దరూ కలవనున్నట్లు సమాచారం.

## బర్దిపూర్ ఆశ్రమంలో మంత్రి దామోదర పూజలు

సంగారెడ్డి,డిసెంబర్26 :

జిల్లాలోని ఝరాసంఘం మండలం బర్దిపూర్ గ్రామంలోని శ్రీ దత్తగిరి ఆశ్రమంలో నిర్వహించిన దత్తాత్రేయ జయంతి ఉత్సవాల్లో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహా పాల్గొన్నారు. ఆశ్రమ పీఠాదిపతి అవధూతగిరి మహారాజ్, వేద పాఠశాల విద్యార్థులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సందర్భంగా మంత్రి దామోదర రాజానర్సింహా మాట్లాడుతూ.. దత్తాత్రేయుని శుభాశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. బర్దిపూర్ దత్తాత్రేయ ఆశ్రమానికి అనవాయితీగా ప్రతిసారి వచ్చి మొక్కులు చెల్లించుకుంటానని తెలిపారు. మంత్రి వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

## 28 నుంచి ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్

వరంగల్,డిసెంబర్26 :

కాకతీయ యూనివర్సిటీలో ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ సదస్సులను ఈనెల 28, 29, 30వ తేదీల్లో నిర్వహిస్తున్నట్లు కాకతీయ యూనివర్సిటీ వీసీ తాటికొండ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశంలోని ప్రధాన యూనివర్సిటీల నుంచి ప్రొఫెసర్లు సదస్సులో పాల్గొంటారని చెప్పారు. 11మంది యువ పరిశోధకులకు అవార్డులు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.1935లో అలహాబాద్ కేంద్రంగా ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ స్థాపించబడిందని వీసీ రమేష్ తెలిపారు.

## ఇటుకబట్టీ కూలి ఆరుగురు దుర్మరణం

రూర్కీ,డిసెంబర్26 :

ఉత్తరాఖండ్ లోని రూర్కీ లో మంగళవారంనాడు ఘోర విషాదం చోటుచేసుకుంది. లహబోలి గ్రామంలో ఇటుక బట్టీ గోడకూలి బట్టీ ఆరుగురు కార్మికులు దుర్మరణం పాలయ్యారు. పలువురు గాయపడ్డారు. గోడ శిథిలాల కింద చిక్కుకున్న కార్మికులను సురక్షితంగా బయటకు తెచ్చేందుకు సహాయక చర్యలు జరుగుతున్నాయి. ప్రాథమిక సమాచారం ప్రకారం, బట్టీలో ఇటుకలు నింపుతుండగా ఈ ప్రమాదం జరిగింది. వెంటనే స్థానిక యంత్రాంగ, పోలీసులు రంగంలోకి దిగారు. జేసీబీ సాయంతో శిథిలాలను తొలగిస్తున్నట్టు అధికారులు తెలిపారు. వైద్య సహాయక బృందం కూడా ఘటనా స్థలికి చేరుకుంది.

## ఇందల్‌వాయి టోల్‌ప్లాజా వద్ద లారీ బీభత్సం

కారును ఢీకొనడంతో ముగ్గురుకి గాయాలు

నిజామాబాద్,డిసెంబర్26 :

నిజామాబాద్ జిల్లాలో ఓ లారీ బీభత్సం సృష్టించింది. మంగళవారం ఇందల్వాయి టోల్ ప్లాజా దగ్గర వేగంగా వచ్చి ఓ లారీ, ముందు వెళ్తున్న కారును ఢీకొట్టింది. దీంతో కారు..టోల్ ప్లాజా కౌంటర్ లోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స కోసం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.లారీ డ్రైవర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. డ్రైవర్ మద్యం మత్తులో ఉండటం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. గాయపడిన వారిలో ఇద్దరు టోల్ ప్లాజా సిబ్బంది, కారులో ప్రయాణిస్తున్న మరో వ్యక్తి ఉన్నారని చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని పోలీసులు తెలిపారు.

## చిన్నారి కిడ్నాప్‌ను ఛేదించిన పోలీసులు

మహిళా కిడ్నాప్ అరెస్ట్

హైదరాబాద్,డిసెంబర్26 :

పాతబస్తీలో 18 నెలల చిన్నారి కిడ్నాప్ కేసు సుఖాంతమైంది. బహుదూర్‌పురా పీఎస్ పరిధిలోని కిషన్‌బాగ్‌లో సోమవారం ఏడాదిన్నర వయసున్న చిన్నారి కిడ్నాప్‌కు గురైంది. పాపను ఓ మహిళ అపహరించి తీసుకెళ్లుతున్న దృశ్యాలు సీసీటీవీ ఫుటేజీలో రికార్డయ్యాయి. సీసీటీవీ ఆధారంగా 24 గంటల వ్యవధిలోనే పసికందు ఆచూకీని బహదూర్‌పురా పోలీసులు కనుగొన్నారు. ఫిర్యాదు ఇచ్చిన నాలుగు గంటల్లోనే కిడ్నాప్ కేసును చేధించారు. కిడ్నాప్ చేసిన మహిళను అరెస్ట్ చేశారు. చిన్నారిని తల్లిదండ్రులకు పోలీసుల అప్పగించారు. తన కొడుకుకి 8 ఏళ్లుగా పిల్లలు పుట్టకపోవడంతో మహిళ.. పాపను కిడ్నాప్ చేసినట్లు పోలీసులు తెలిపారు.



## ఉస్మానియాలో మృతి చెందిన వారికి కోవిడ్

పరీక్షల్లో గుర్తించిన వైద్యులు

హైదరాబాద్,డిసెంబర్26 :

దాదాపు మూడేళ్లు ప్రపంచాన్ని ముప్పుతిప్పలు పెట్టిన కరోనా వైరస్ మరోసారి చాపకింద నీరులా విస్తరిస్తుంది. భారత్‌తోపాటు తెలంగాణలోనూ మళ్లీ కోవిడ్ కలవరం రేపుతోంది. రోజురోజుకు పాజిటివ్ కేసులు పెరుగుతున్నాయి. దేశంలో గత 24 గంటల్లో 412 మంది కోవిడ్ బారిన పడగా.. ముగ్గురు మరణించారు. ప్రస్తుతం 4,170 యాక్టివ్ కేసులు ఉన్నాయి. తాజాగా తెలంగాణలో ఈ ఏడాది తొలి కరోనా మరణం సంభవించింది. ఉస్మానియా ఆసుపత్రిలో కోవిడ్‌తో ఇద్దరురోగులు ప్రాణాలు విడిచారు. మరో ఇద్దరు జూనియర్ డాక్టర్‌లకు సైతం పాజిటివ్‌గా తేలింది. అనారోగ్య సంబంధిత వ్యాధిలతో ఇద్దరు వ్యక్తులు ఆసుపత్రిలో చేరగా.. సమస్య తీవ్రం కావడంతో ఇద్దరురోగులు మరణించారు.. మృతులకు కరోనా పరీక్షలు నిర్వహించగా పాజిటివ్‌గా వైద్యులు నిర్ధారించారు. మృతులను 60 ఏళ్ల వ్యక్తితోపాటు 40 ఏళ్ల వ్యక్తిగా తెలిపారు. తెలంగాణలోనూ కోవిడ్ వ్యాప్తి పెరుగుతోంది. రాష్ట్రంలో గడిచిన 24 గంటల వ్యవధిలో 12 కొత్త కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం 55 యాక్టివ్ కేసులు ఉన్నాయి. ఒక్క హైదరాబాద్‌లోనే అత్యధికంగా 45 మంది వైరస్ బారిన పడ్డారు. ఎర్రగడ్డ చెస్ట్ ఆసుపత్రిలో 54 పాజిటివ్ చేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో అధికారులు కోవిడ్ టెస్ట్‌లు పెంచారు,

# తెలంగాణలో ఎంపి ఎన్నికలపై బిజెపి నజర్

◆ 28న హైదరాబాద్‌కు వస్తున్న అమిత్ షా

◆ కొంగర కలాన్‌లో నేతలతో సమీక్ష

హైదరాబాద్,డిసెంబర్26 :

లోక్‌సభ ఎన్నికలకు తెలంగాణ బీజేపీ కసరత్తు మొదలు పెట్టింది. టీబీజేపీ నేతలకు దిశానిర్దేశర చేసేందుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ నెల 28న తెలంగాణకు వస్తున్నారు. తెలంగాణలో మెజారిటీ స్థానాల్లో గెలుస్తామని, ప్రధాని మోదీ నేతృత్వంలో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి కొలువుతీరుతుందని కమలనాథులంటున్నారు. సార్వత్రిక ఎన్నికలకు గడువు సమీపిస్తున్న వేళ తెలంగాణపై భారతీయ జనతా పార్టీ ఫోకస్ చేసింది. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో ఎనిమిది





సీట్లు గెలవడంతో పాటు ఓట్ షేర్ కూడా గణనీయంగా పెరగడంతో పార్టీ వర్గాల్లో జోష్ నెలకొంది. ఇదే దూకుడును పార్లమెంట్ ఎన్నికల్లోనూ కొనసాగించాలని యోచిస్తోంది. గత లోక్‌సభ ఎన్నికల్లో 4 సీట్లు గెలుచుకున్న బీజేపీ ఈసారి పదికి పైగా స్థానాలపై గురిపెట్టింది. ఇందులో భాగంగా ముందస్తుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకుంటోంది. అభ్యర్థుల ఎంపికతో పాటు క్యాడర్‌కు మార్గ నిర్దేశం చేసేందుకు స్వయంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా రంగంలోకి దిగుతున్నారు. ఈ నెల 28న అమిత్ షా హైదరాబాద్ వస్తున్నారు. రంగారెడ్డి జిల్లా కొంగర్‌కలాన్‌లో పార్టీ మండల స్థాయి అధ్యక్షులు, ఆపై స్థాయి నేతలతో సమావేశమవుతారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై రాష్ట్ర నాయకత్వంతో చర్చిస్తారు. జనవరి 22న అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవం, రాములోరి విగ్రహ ప్రాణప్రతిష్ఠ తర్వాత తెలంగాణలో బీజేపీకి మరింత సానుకూలత ఏర్పడుతోందని కమలనాథులు అంచనావేస్తున్నారు.

# మేడిగడ్డ కుంగడం తెలంగాణకు తలవంపులు

◆ ఖమ్మం పర్యటనలో మంత్రి కోమటిఎడ్డి

ఖమ్మం,డిసెంబర్26 :

బీఆర్ఎస్ పాలనలో విధ్వంసానికి గురైన తెలంగాణలో పాలనను గాడిలో పెడుతున్నామని, ప్రాజెక్టుల పేరుతో కోట్ల రూపాయలు దోచుకున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి విమర్శించారు. మంగళవారం మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా ఇన్ ఛార్జీ మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ.. కాళేశ్వరం డిజైన్ చేశానని చెప్పుకున్న కేసీఆర్ ఒక్క ఎకరాకు నీరు ఇవ్వలేదని, కనీసం కాలువలు తవ్వలేదని విమర్శించారు. మేడిగడ్డ కుంగిపోవటం తెలంగాణకే తలవంపులని అన్నారు. మేడిగడ్డ కుంగటం విధ్వంస చర్య అని కల్లబొల్లి మాటలు చెప్పారన్నారు. ఖమ్మం జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రాన్నిఅన్ని రంగాలలో అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు. పేదవాడి ఆత్మగౌరవం నిలబెడతామని, నిజాయితో కూడిన పాలన ప్రజలకు అందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి స్పష్టం చేశారు. అవినీతిని సహించేది లేదన్నారు. విచారణలో అన్ని విషయాలు తెలుస్తాయని అన్నారు. అవినీతికి పాల్పడ్డ ఎవరినీ వదలబోమని మంత్రి స్పష్టం చేశారు.

# మారుమూల ప్రాంతాల అభివృద్ధి

◆ మంత్రి సీతక్క హామీ

మహబూబాబాద్,డిసెంబర్26 :

జిల్లాలోని మారుమూల ప్రాంతంలో ఉన్న వెనకబడిన మండలాలు కొత్తగూడ, గంగారం అభివృద్ధికి అంకిత భావంతో పనిచేస్తానని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ(సీతక్క)అన్నారు. మంగళవారం మంత్రి కొత్తగూడ మండలంలో విస్తృతంగా పర్యటించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ శశాంక, ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్, ఐ.టి.డి.ఎ. పీఓ అంకిత్ తో కలిసి లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..రెండు మండలాల్లో తాగునీటి కొరత అధికంగా ఉన్నందన నిరంతరంగా నీళ్లు అందించే విధంగా అధికారులు దృష్టి సారించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్ర భవనాలకు మరమ్మతులు ఉంటే నిధులు మంజూరు చేస్తానని, అన్ని వసతులు కల్పించాలన్నారు. రాష్ట్రంలోని 14 వేల పోస్టులు ఖాళీలు ఉన్నట్లు తమ దృష్టిలో ఉందని త్వరలోనే భర్తీ చేస్తామని తెలియజేశారు. నిధులు మంజూరైన చోట త్వరితగతిన పనులు పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు బ్యాంక్ అదనపు బ్రాంచికి కోరినందున త్వరలోనే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజాపాలనను అంకిత భావంతో చేపట్టి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ ఎర్రయ్య, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ హేమలత, తదితరులు పాల్గొన్నారు.

# ప్రియుడిని ఇరికించబోయి దొరికిన యువతి

◆ గంజాయి కేసులో పన్నిన దుర్మార్గం

హైదరాబాద్,డిసెంబర్26 :

మాజీ ప్రియుడిని గంజాయి కేసులో ఇరికించి జైలుకు పంపించేందుకు ఓ యువతి పన్నిన పన్నాగం బెడిసి కొట్టింది. పోలీసు విచారణలో ఆమె దొరికి పోయింది. హైదరాబాద్ లో చోటుచేసుకున్న ఈ ఘటనలో అసలు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళితే.. రహమత్‌నగర్‌లో నివాసముంటున్న రింకీ.. అమీర్‌పేటలోని ఓ ఫైనాన్స్ కంపెనీలో పనిచేస్తోంది. సరూర్‌నగర్‌కు చెందిన శ్రవణ్ కూడా అదే ప్రాంతంలో పనిచేస్తున్నాడు. వీరిద్దరూ కొంతకాలం ప్రేమించుకున్నారు. ఆ తర్వాత శ్రవణ్ ఆమెను దూరం పెడుతూ వచ్చాడు. దీంతో అతనిపై కక్ష పెంచుకున్న రింకీ.. ఎలాగైనా అతడిని జైలుకు పంపి ప్రతీకారం తీర్చుకోవాలని నిర్ణయించుకుంది. పథకం ప్రకారం.. తన స్నేహితులతో కలిసి మంగళ్‌హాట్‌లో రూ.4 వేలకు 40 గ్రాముల గంజాయి కొనుగోలు చేసింది. 8 గ్రాముల చొప్పున ఐదు ప్యాకెట్లు తయారుచేసి తన వద్ద పెట్టుకుంది. తన స్నేహితులతో శ్రవణ్‌కు ఫోన్ చేయించి.. అమీర్‌పేట సమీపంలోని ఓ పార్క్ వద్దకు రప్పించింది. ఆ తర్వాత రింకీ, ఆమె స్నేహితులు, శ్రవణ్‌తో కలిసి జూబ్లీహిల్స్‌లోని ఓ పబ్‌కు వెళ్లారు. అందరూ పబ్‌లో ఉన్న సమయంలో రింకీ.. తనకు తెలిసిన ఓ కానిస్టేబుల్‌కు ఫోన్ చేసి.. శ్రవణ్ అనే వ్యక్తి గంజాయి విక్రయిస్తున్నారు, ఫలానా నంబరు కారులో గంజాయి ప్యాకెట్లు ఉన్నాయని చెప్పింది. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు కారును తనిఖీ చేయగా గంజాయి పొట్లాలు లభ్యమయ్యాయి. వెంటనే శ్రవణ్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా.. కారు నాది కాదు, వేరే వాళ్ల కారులో వచ్చానని చెప్పాడు. దీంతో కారులో వచ్చిన వారందరినీ పోలీసులు తమదైన శైలిలో విచారించడంతో అసలు విషయం వెలుగుచూసింది. తనను దూరం పెట్టాడనే కక్షతోనే మాజీ ప్రియుడు శ్రవణ్‌పై ప్రతీకారం తీర్చుకోవాలని రింకీనే ఇదంతా చేసిందని పోలీసులు తేల్చారు. ఈ కేసులో రింకీతో పాటు ఆమెకు సహకరించిన మరో ఆరుగురిని పోలీసులు అరెస్టు చేశారు.

# గురుగోవింద్ సింగ్ పోరాటం గొప్పది

◆ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్య

హైదరాబాద్,డిసెంబర్26 ):

గురుగోవింద్ సింగ్ పోరాటం చాలా గొప్పదని.. వారి కుమారుల పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానిం చారు. మంగళవారం వీర్ బాల్ దినోత్సవం సందర్భంగా అమీర్‌పేటలోని గురుద్వార్‌ను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ... పదో సిక్కు గురువు గురు గోవింద్ సింగ్ కుమారులైన.. బాబా జోరావర్ సింగ్ (9 ఏళ్లు), బాబా ఫతే సింగ్ (6 ఏళ్లు) ధర్మ కోసం బలిదానం అయ్యారని.. వారి పెద్ద కుమారులు సైతం మొఘల్ సైన్యంతో పోరాటం చేసి ధర్మం కోసం బలిదానం చేశారని చెప్పారు. చివరకు గురుగోవింద్ సింగ్ ఇద్దరు పుత్రులు కూడా ఔరంగజేబు సైన్యం బంధించి సిక్కు మతం నుంచి ఇస్లాం మతంలోకి మారాలని ఒత్తిడి చేసిందన్నారు. ఇస్లాంను స్వీకరించాలి, సిక్కు మతాన్ని వదిలేయాలని అనేక రకాలుగా వేధింపులకు, దౌర్జన్యాలకు గురిచేశారని తెలిపారు. మతం మారే ప్రసక్తే లేదని ఆ ఇద్దరు పసిపిల్లలు ఔరంగజేబుకు, మొఘల్ సైన్యానికి సవాల్ విసిరారని చెప్పారు. చివరకు ఆ ఇద్దరు పసిపిల్లలను నిర్దాక్షిణ్యంగా ప్రాణాలతో సమాధి చేసి వారిని బలిగొన్నారని.. వారి త్యాగనిరతికి స్ఫూర్తిగా డిసెంబరు 25వ తేదీన ఢిల్లీలో కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో 'వీర బాల్ దివస్' నిర్వహించాలని దేశమంతా వేలాది కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. దేశంలోని చాలామంది మంత్రులు, ముఖ్యమంత్రులు, శాసనసభ్యులు అనేక ప్రాంతాల్లో గురుద్వార్‌కు వెళ్లి శ్రద్ధాంజలి ఘటిస్తున్నారని గుర్తుచేశారు. వీర పోరాటంలో మరణించిన వీర బాలలకు ఈరోజు నివాళులర్పించి, వారి త్యాగాలను స్మరించుకున్నానని అన్నారు. గురుగోవింద్ సింగ్ చేసిన పోరాటం గురించి ఎగ్జిబిషన్‌లు ఏర్పాటు చేసి వీడియోల ద్వారా వివరిస్తోందని తెలిపారు. గురుగోవింద్ సింగ్, వారి తనయులను మనందరం కూడా స్మరించుకోవాలని... వారి స్ఫూర్తితో దేశ అభివృద్ధి కోసం ముందడుగు వేయాలని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# మరీ ఇంత చెత్త రికార్డా!!



దక్షిణాఫ్రికా టూర్‌లో ఉన్న భారత జట్టు టెస్టు సిరీస్ ప్రారంభించగా, సెంచూరియన్‌లోని సూపర్‌స్పోర్ట్స్ పార్క్‌లో తొలి మ్యాచ్ జరుగుతోంది. ఈ సిరీస్ కోసం, ప్రపంచ కప్ తర్వాత భారతదేశానికి చెందిన స్టార్ ఆటగాళ్లు తిరిగి వచ్చారు. ఇందులో కెప్టెన్ రోహిత్ శర్మ పేరు కూడా ఉంది. అయితే, దక్షిణాఫ్రికా పర్యటనలో మొదటి ఇన్నింగ్స్‌లో హిట్‌మ్యాన్ ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయాడు. ఘోరంగా ఫ్లాప్ అయ్యాడు. రోహిత్ 14 బంతుల్లో కేవలం 5 పరుగులు మాత్రమే చేసి పెవిలియన్‌కు చేరుకున్నాడు. భారత కెప్టెన్ కగిసో రబాడ ఆరంభ ఓవర్లలో ఇబ్బందిని ఎదుర్కొని, తర్వాత అతని బౌలింగ్‌లోనే ఔటయ్యాడు. కగిసో రబాడ వేసిన బంతిని హుక్ షాట్ ఆడిన రోహిత్ శర్మ.. ఫైన్ లెగ్ వద్ద నిలబడిన నాండ్రే బెర్గర్‌కి డైరెక్ట్ క్యాచ్ ఇచ్చి పెవిలియన్ బాట పట్టాడు. ఈ విధంగా రోహిత్ తొలి ఇన్నింగ్స్‌లో స్వల్ప స్కోరుకే తన ఆట ముగించాడు. దక్షిణాఫ్రికా గడ్డపై రోహిత్ ఇంతకు ముందు ఫ్లాప్ కాగా మరోసారి అదే ట్రెండ్ కనిపించింది. రోహిత్ శర్మ తరచుగా రబాడ ముందు ఇబ్బందిపడుతూనే ఉన్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో రోహిత్‌ను రబడ 15వ సారి ఔట్ చేయడం విశేషం. టెస్టు గురించి మాట్లాడితే, రోహిత్ శర్మ 5వ సారి రబాడ చేతిలో తన వికెట్ కోల్పోయాడు. దక్షిణాఫ్రికాలో రోహిత్ శర్మ బ్యాట్ ఎప్పుడూ నిలబడలేదు. ఈ ఆటగాడు దక్షిణాఫ్రికాలో ఇంతవరకు హాఫ్ సెంచరీ కూడా చేయలేకపోయాడు. టెస్టుల్లో అతని బ్యాటింగ్ సగటు 14.22 మాత్రమే. రోహిత్ శర్మ ఔటైన తర్వాత యశస్వి జైస్వాల్, శుభమన్ గిల్ కూడా నిరాశపరిచారు. 10వ ఓవర్‌లో జైస్వాల్ నాండ్రే బెర్గర్ వేసిన బంతిని డ్రైవ్ చేసేందుకు ప్రయత్నించగా, బంతి అతని బ్యాట్ అంచుని తీసుకుని వికెట్ కీపర్ చేతుల్లోకి వెళ్లింది. జైస్వాల్ 37 బంతుల్లో 17 పరుగులు చేశాడు. ఆ తర్వాత బర్గర్ శుభ్‌మన్ గిల్‌ను పెవిలియన్ చేర్చాడు. వైట్ బాల్ క్రికెట్‌లో తన బ్యాటింగ్ సత్తా ఏంటో నిరూపించుకున్న గిల్ టెస్టులో మళ్లీ విఫలమయ్యాడు. అతను కేవలం 2 పరుగులు మాత్రమే చేయగలిగాడు. సెంచూరియన్‌లోని ఫాస్ట్ అండ్ క్లిష్ట పిచ్‌పై టీమ్ ఇండియా బ్యాట్స్‌మెన్ మళ్లీ ఫ్లాప్ అయ్యారని స్పష్టమైంది.

# ధోని అరుదైన రికార్డుకు ? చేరువలో రోహిత్ శర్మ



వన్డే ప్రపంచకప్– 2023 ఫైనల్ మ్యాచ్ లో ఓడిపోయిన తర్వాత విశ్రాంతి తీసుకున్న భారత జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ తిరిగి మైదానంలో అడుగు పెట్టేందుకు రెడీ అవుతున్నాడు. సౌతాఫ్రికాతో టెస్టు సిరీస్‌లో టీమిండియాను హిట్‌మ్యాన్ ముందుండి నడిపించనున్నాడు. ఇక, రోహిత్‌తో పాటు సీనియర్ ఆటగాళ్లు విరాట్ కోహ్లి, జస్ప్రీత్ బుమ్రా సైతం ఈ సిరీస్‌లో భాగం కాబోతున్నారు. రేపటి నుంచి సెంచూరియన్ వేదికగా జరగబోతున్న తొలి టెస్టుతో ఈ సిరీస్ ప్రారంభం కానుంది. అయితే, తొలి టెస్టుకు ముందు టీమిండియా సారథి రోహిత్ శర్మను ఓ అరుదైన రికార్డు ఊరిస్తోంది. మొదటి టెస్టులో హిట్‌మ్యాన్ మరో 2 సిక్సులు కొట్టినట్లైతే.. టెస్టు క్రికెట్‌లో అత్యధిక సిక్సులు కొట్టిన రెండో భారతీయ ఆటగాడిగా రికార్డ్ సృష్టిస్తాడు. ఈ క్రమంలో టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనిని హిట్ మ్యాన్ అధిగమిస్తాడు. టెస్టుల్లో ఇప్పటి వరకు రోహిత్ శర్మ(77 సిక్సులు), ధోని(78) సిక్సులు కొట్టారు. ఇక, ఈ అరుదైన రికార్డు సాధించిన జాబితాలో టీమిండియా మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్(90) తొలి స్థానంలో ఉండగా, రెండు సిక్సులు కొడితే రోహిత్ శర్మ సెకండ్ ప్లేస్ లోకి వెళ్లాడు.

# డేవిడ్ వార్నర్ ఖాతాలో మరో అరుదైన రికార్డ్



మెల్‌బోర్న్‌లో పాకిస్థాన్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో డేవిడ్ వార్నర్ ప్రత్యేక రికార్డును లిఖించాడు. టాస్ గెలిచిన పాకిస్థాన్ ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. అందుకు తగ్గట్టుగానే ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆస్ట్రేలియా జట్టుకు డేవిడ్ వార్నర్, ఉస్మాన్ ఖవాజాలు శుభారంభం అందించారు. తొలి వికెట్‌కు 90 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పిన డేవిడ్ వార్నర్ (38).. స్లిప్ వద్ద సల్మాన్ అలీ ఆఘా చేతికి చిక్కాడు. ఈ ఇన్నింగ్స్‌లో 38 పరుగులతో వార్నర్ అంతర్జాతీయ క్రికెట్‌లో ఆస్ట్రేలియా తరపున అత్యధిక పరుగులు చేసిన రెండో బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. గతంలో స్టీవ్ వా ఈ జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. ఆసీస్ మాజీ కెప్టెన్ 548 ఇన్నింగ్స్‌లలో 18496 పరుగులు చేశాడు. ఇప్పుడు ఈ రికార్డును డేవిడ్ వార్నర్ బద్దలు కొట్టి రెండో స్థానంలో నిలిచాడు. ఆస్ట్రేలియా తరపున 460 ఇన్నింగ్స్‌లు ఆడిన డేవిడ్ వార్నర్.. ఇప్పటివరకు 18502 పరుగులు చేశాడు. దీంతో ఆసీస్ తరపున అత్యధిక పరుగులు చేసిన రెండో బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఈ జాబితాలో రికీ పాంటింగ్ అగ్రస్థానంలో ఉన్నాడు. పాటింగ్ అంతర్జాతీయ క్రికెట్‌లో 667 ఇన్నింగ్స్‌ల ద్వారా మొత్తం 27368 పరుగులు సాధించాడు. దీంతో ఆస్ట్రేలియా తరపున అంతర్జాతీయ క్రికెట్‌లో అ త్య ధి క పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఈ జాబితాలో డేవిడ్ వార్నర్ 2వ స్థానంలో ఉన్నా.. అగ్రస్థానంలో ఉండలేదని చెప్పొచ్చు. ఎందుకంటే జనవరి 3 నుంచి పాకిస్థాన్‌తో జరిగే 3వ మ్యాచ్ ద్వారా వార్నర్ టెస్టు క్రికెట్‌కు వీడ్కోలు పలుకనున్నాడు. అలాగే 37 ఏళ్ల వార్నర్ ఇక నుంచి వన్డే, టీ20 జట్లలో కనిపించడం అనుమానమే. అందువల్ల ఆస్ట్రేలియా తరపున 27,000కు పైగా పరుగులు చేసిన రికీ పాంటింగ్ రికార్డు సేఫ్ అని చెప్పొచ్చు. మెల్‌బోర్న్ వేదికగా పాకిస్థాన్‌తో జరుగుతున్న 2వ టెస్టు మ్యాచ్‌లో ఆస్ట్రేలియా జట్టుకు శుభారంభం లభించింది. ఓపెనర్లు డేవిడ్ వార్నర్ (38), ఉస్మాన్ ఖవాజా (42) శుభారంభం ఇచ్చి వికెట్లను కోల్పోయారు. తొలి రోజు ఆటముగిసే సమయానికి 66 ఓవర్లలో ఆస్ట్రేలియా జట్టు 3 వికెట్లు కోల్పోయి 187 పరుగులు చేసింది. క్రీజులో మార్నస్ లాబుషాగ్నే (44), ట్రావిస్ హెడ్ (9) బ్యాటింగ్ చేస్తున్నారు.

**ఇరు జట్లు:**

పాకిస్థాన్ (ప్లేయింగ్ %శ×%): అబ్దుల్లా షఫీక్, ఇమామ్–ఉల్–హక్, షాన్ మసూద్(కెప్టెన్), బాబర్ ఆజం, సౌద్ షకీల్, మహ్మద్ రిజ్వాన్(కీపర్), అఘా సల్మాన్, అమీర్ జమాల్, షాహీన్ అఫ్రిది, హసన్ అలీ, మీర్ హమ్జా. ఆస్ట్రేలియా (ప్లేయింగ్ %శ×%): డేవిడ్ వార్నర్, ఉస్మాన్ ఖవాజా, మార్నస్ లాబుషాగ్నే, స్టీవెన్ స్మిత్, ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్, అలెక్స్ కారీ(కీపర్), మిచెల్ స్టార్క్, పాట్ కమిన్స్(కెప్టెన్), నాథన్ లియాన్, జోష్ హేజిల్‌వుడ్.

# లక్నో సూపర్ జెయింట్స్‌లోకి సురేష్ రైనా!



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2024 సీజన్‌లో టీమిండియా మాజీ ఆటగాడు, మిస్టర్ ఐపీఎల్ సురేష్ రైనా లక్నో సూపర్ జెయింట్స్ జట్టులో చేరనున్నాడు. రైనాను మెంటార్‌గా నియమించేందుకు లక్నో ఫ్రాంచైజీ సిద్ధమైనట్లు సమాచారం. ఇప్పటికే రైనాతో లక్నో ఫ్రాంచైజీ ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. తాజాగా మిస్టర్ ఐపీఎల్ చేసిన ట్వీట్ ఈ వార్తలకు మరింత ఊతమిస్తోంది. 'లక్నో సూపర్ జెయింట్స్‌తో సురేష్ రైనా ఒప్పందం కుదర్చుకోలేదు. సోషల్ మీడియాలో వచ్చే వార్తలు అన్ని అవాస్తవం' ఓ జర్నలిస్ట్ ట్వీట్ చేశాడు. ఆ ట్వీట్‌కు రైనా స్పందించాడు. 'ఆ వార్తలు ఎందుకు నిజం కాకూడదు?' అని రిప్లే ఇచ్చాడు. దీంతో రైనాను లక్నో జట్టులో చేరడం ఖాయమని ఫాన్స్ ఫిక్స్ అయిపోయారు. గత రెండు సీజన్లగా మెంటార్‌గా ఉన్న టీమిండియా మాజీ ఓపెనర్ గౌతమ్ గంభీర్‌ను ఐపీఎల్ 2024 వేలానికి ముందు లక్నో విడిచిపెట్టింది. గంభీర్ స్థానాన్ని రైనాతో భర్తీ చేసేందుకు లక్నో యాజమాన్యం సిద్ధమైంది. ఐపీఎల్‌లో సురేష్ రైనాకు అద్భుత రికార్డు ఉంది. మిస్టర్ ఐపీఎల్‌గా పేరొందిన రైనా.. 205 మ్యాచ్‌లు ఆడి 5,528 పరుగులు చేశాడు. ఇందులో ఓ సెంచరీ, 39 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. చెన్నై సూపర్ కింగ్స్ నాలుగుసార్లు ఛాంపియన్‌గా నిలవడంలో? రైనా కీలక పాత్ర పోషించాడు. 2020 వరకు బాగా ఆడిన రైనా.. ఆ తర్వాతి రెండు సీజన్లు పెద్దగా ప్రభావం చూపలేదు. దాంతో రైనాను చెన్నై వేలంలోకి విడిచిపెట్టింది. 2023లో రైనాను ఏ ఫ్రాంచైజీ కొనుగోలు చేయలేదు. ప్రస్తుతం మిస్టర్ ఐపీఎల్ వ్యాఖ్యాతగా కొనసాగుతున్నాడు.

# ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు ముగ్గురు ఆటగాళ్లపై భారీ చర్యలు

ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు తన ముగ్గురు ఆటగాళ్లపై భారీ చర్యలు తీసుకుంది. ఫ్రాంచైజీ క్రికెట్ ఆడకుండా ముగ్గురు ఆటగాళ్లపై నిషేధం విధించింది. ముగ్గురు ఆటగాళ్లు ముజీబ్ ఉర్ రెహ్మాన్, నవీన్ ఉల్ హక్, ఫజల్ ఫరూఖీలను జాతీయ కాంట్రాక్టు నుంచి విడుదల చేయాలన్న అభ్యర్థనను ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్ బోర్డు తిరస్కరించింది. ఇది కాకుండా, ఈ ముగ్గురు ఆటగాళ్లపై బోర్డు క్రమశిక్షణా చర్యలు తీసుకుంది. ఈ ముగ్గురు ఆటగాళ్ల సెంట్రల్ కాంట్రాక్టులను కూడా నిలిపివేసింది. దీంతో పాటు వచ్చే రెండేళ్లపాటు ఈ ఆటగాళ్లకు ఎన్‌ఓసీ ఇవ్వకూడదని కూడా నిర్ణయించారు. ఇప్పటికే ఉన్న ఏదైనా %చీూజ%ని రద్దు చేయడం కూడా ఇందులో పేర్కొంది. ముజీబ్ ఉర్ రెహ్మాన్, నవీన్ ఉల్ హక్, ఫజల్ ఫరూఖీలు ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ లీగ్‌లలో ఆడేందుకు నేషనల్ సెంట్రల్ కాంట్రాక్ట్‌ను విడుదల చేయాలని ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డును అభ్యర్థించారు. ముగ్గురు ఆటగాళ్లు తమ నిర్ణయాన్ని బోర్డుకు తెలియజేశారు. జనవరి 1, 2024 నుంచి ప్రారంభమయ్యే సెంట్రల్ కాంట్రాక్ట్ నుంచి తమను తాము విడుదల చేయాలనే కోరికను వ్యక్తం చేశారు. జాతీయ ఈవెంట్‌లలో పాల్గొనడానికి వారి సమ్మతిని పరిగణనలోకి తీసుకోవాలని అభ్యర్థించారు. జాతీయ జట్టుకు ప్రాధాన్యత ఇవ్వకుండా లీగ్ టోర్నీలో ఆడేందుకు ఈ ముగ్గురు ఆటగాళ్లు ప్రాధాన్యత ఇవ్వడంపై బోర్డు ఆగ్రహం వ్యక్తం చేసింది. ముగ్గురు ఆటగాళ్ల సెంట్రల్ కాంట్రాక్టులను నిలిపివేస్తున్నట్లు ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్ బోర్డు అధికారికంగా ప్రకటన విడుదల చేసింది.

బోర్డు విడుదల చేసిన ఒక ప్రకటనలో, ఈ ముగ్గురు ఆటగాళ్లు ఆఫ్ఘనిస్తాన్‌కు ఆడటం కంటే వాణిజ్య లీగ్, వారి వ్యక్తిగత ప్రయోజనాలపై ఎక్కువ శ్రద్ధ చూపుతున్నారని పేర్కొంది. వీరు జాతీయ జట్టుకు ప్రాధాన్యత ఇవ్వడం లేదంటూ పేర్కొంది. ఏసిబీ నిర్ణయం ఈ ముగ్గురు ఆటగాళ్లు %ళూూ% ఆడడాన్ని కూడా ప్రభావితం చేయవచ్చు. అఫ్గానిస్తాన్ క్రికెట్ బోర్డు ఇచ్చిన ప్రస్తుత ఆర్డర్ భవిష్యత్తులో ముజీబ్ ఉర్ రెహ్మాన్, నవీన్ ఉల్ హక్, ఫజల్ ఫారూఖీ %ళూూ% ఆడడాన్ని కూడా ప్రభావితం చేయవచ్చు. అయితే, ఏసీబీ కూడా ప్రస్తుత ఎన్‌ఓసీని రద్దు చేయలేదు.

అయితే, ఈ ముగ్గురు ఆటగాళ్లకు రెండేళ్లపాటు ఎన్‌ఓసీ ఇవ్వకూడదని ఏసీబీ తన ఆర్డర్‌లో నిర్ణయించింది. ఇప్పటికే ఉన్న ఏదైనా %చీూజ%ని రద్దు చేయడం కూడా ఇందులో ఉంటుంది. ఐపీఎల్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టులో ముజీబ్ ఉర్ రెహ్మాన్ చోటు దక్కించుకున్నాడు. నవీన్ ఉల్ లక్నో సూపర్ జెయింట్స్ తరపున ఆడుతుండగా, ఫజల్ ఫరూఖీ సన్ రైజర్స్ హైదరాబాద్ తరపున ఆడుతున్నారు. 24 ఏళ్ల ఫాస్ట్ బౌలర్ భారత్‌లో జరిగిన వన్డే ప్రపంచకప్ తర్వాత వన్డే నుంచి రిటైర్ అయ్యాడు. వరల్డ్ కప్ సందర్భంగా నవంబర్ 7న లీగ్‌లో ఆస్ట్రేలియాతో నవీన్ తన చివరి వన్డే ఆడాడు. వన్డే ప్రపంచకప్‌లో ఆఫ్ఘనిస్థాన్ అద్భుత ప్రదర్శన చేసింది. భారత్‌లో జరిగిన వన్డే ప్రపంచకప్‌లో అఫ్గానిస్థాన్ జట్టు ఊహించిన దానికంటే మెరుగైన ప్రదర్శన చేసింది. ఆ జట్టు 9 మ్యాచ్‌ల్లో 4 గెలిచింది. ఆఫ్ఘన్ జట్టు ఇంగ్లండ్, పాకిస్థాన్, శ్రీలంక, నెదర్లాండ్స్‌ను ఓడించింది. పాకిస్థాన్‌పై 8 వికెట్ల తేడాతో ఆఫ్ఘనిస్తాన్, 7 వికెట్ల తేడాతో శ్రీలంక, 69 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌పై విజయం సాధించింది.



# అయోధ్య ప్రతిష్ఠాపనకు ప్రభాస్‌కు ఆహ్వానం



## పలువురు సినీ ప్రముఖులకు ఆహ్వానాలు

అయోధ్య రామాలయం ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు సాగుతున్నాయి. వచ్చే ఏడాది జనవరి 22న విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం వైభవంగా జరుగనున్నది. ఈ వేడుకలకు ఓ వైపు చకాచకా ఏర్పాట్లు సాగుతున్నాయి. మరో వైపు శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ వేడుకకు హాజరుకావాలని ప్రముఖులకు ఆహ్వానాలను పంపుతున్నది. ఇందులో భాగంగా ఇప్పటికే దేశంలోని పలువురు రాజకీయ నేతలకు ఆహ్వానాలు అందిన విషయం తెలిసిందే. తాజాగా సినీపరిశ్రమకు చెందిన పలువురు స్టార్స్‌కు ఆహ్వానాలు అందాయి. ఆదిపురుష్' సినిమాలో శ్రీరాముడి పాత్రను పోషించిన దక్షిణాది పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కు తాజాగా ఆహ్వానం అందింది. ఆయనతోపాటు కన్నడ స్టార్ యశ్, బాలీవుడ్ స్టార్స్ రణ్‌బీర్ కపూర్, ఆలియా భట్, అజయ్ దేవ్‌గణ్, సన్నీ దేవోల్, టైగర్ ష్రాఫ్, ఆయుష్మాన్ ఖురానా కూడా అతిథుల జాబితాలో ఉన్నట్లు సినీ వర్గాల సమాచారం. ఇటు అమితాబ్ బచ్చన్, అక్షయ్ కుమార్, చిరంజీవి, రజినీకాంత్, మోహన్‌లాల్, సంజయ్ లీలా బన్సాలీ, మాధురి దీక్షిత్, అనుపమ్ ఖేర్, ధనుష్, రిషబ్ శెట్టికి కూడా ఆహ్వానాలు అందినట్లు నిర్మాత మహావీర్ సన్నిహిత వర్గాలు తెలిపాయి. జనవరి 22న ఆలయంలో ప్రాణ ప్రతిష్టకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. జనవరి 16న వేడుకలు మొదలై.. అదే నెల 22న ముగియనున్నాయి. జనవరి 15 నాటికి వేడుకలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ పేర్కొన్నారు. 22న గర్భాలయంలో రామ్‌లల్లా విగ్రహ ప్రతిష్టాపన జరుగనుండగా.. ప్రధాని మోదీ హాజరవనున్నారు. ఈ వేడుకకు రాజకీయ నాయకులతోపాటు బౌద్ధ మత గురువు దలైలామా, ముఖేష్ అంబానీతో పాటు నటీనటులు, పారిశ్రామికవేత్తలు, ప్రముఖులు హాజరవనున్నారు. మరో వైపు అయోధ్య రామాలయం ప్రారంభోత్సవ నేపథ్యంలో దేశమంతా వేడుకలు నిర్వహించనున్నారు.

# విడుదలకు సిద్ధంగా డెవిల్




సినీ లవర్స్.. ఈ డిసెంబర్ నెలను ఎంతగానో ఎంజాయ్ చేశారు. పాన్ ఇండియా రేంజ్‌లో యానిమల్, డంకీ, సలార్ వంటి భారీ బడ్జెట్ చిత్రాలు విడుదలై బ్లాక్‌బస్టర్ హిట్ కొట్టిన సంగతి తెలిసిందే. దీంతో ఇప్పుడు అందరి దృష్టి నందమూరి కళ్యాణ్ రామ్ స్పై థ్రిల్లర్ 'డెవిల్' సినిమాపై పడింది. ఈ ఏడాది భారీ అంచనాలతో వచ్చిన సినిమాలన్నీ బాక్సాఫీస్ దగ్గర సెన్సేషన్ క్రియేట్ చేశాయి. ఇప్పుడు అలాంటి అంచనాలతో 'డెవిల్' రానుండటంతో అందరిలో ఆసక్తి నెలకొంది.గత ఏడాది బింబిసార వంటి సోషియో ఫాంటసీ చిత్రంతో బ్లాక్ బస్టర్ సాధించాడు కళ్యాణ్ రామ్. ఈ ఏడాదిని 'డెవిల్'తో ఘనంగా పూర్తి చేయాలనుకుంటున్నాడు. ఇప్పటికే సినిమా నుంచి విడుదలైన పాటలు, టీజర్, ట్రైలర్‌లకు అద్భుత స్పందన లభించింది. బ్రిటీష్ కాలంలో గూఢచారి ఎలా ఉండేవారనే విషయాన్ని అసలు ఎవరూ ఊహించలేరు. అలాంటి కొత్త విషయాన్ని డెవిల్ మూవీలో ఆవిష్కరిస్తుండటం విశేషం. సెన్సార్ కార్యక్రమాలు కూడా పూర్తి చేసుకున్న ఈ చిత్రం యు/ఎ సర్టిఫికేట్‌ను పొందింది. 2 గంటల 26 నిమిషాలుగా డెవిల్ రన్ టైమ్‌ను ఫిక్స్ చేశారు. ప్రతి ఫ్రేమ్‌ని రిచ్‌గా అప్పటి బ్రిటీష్ కాలాన్ని ఆవిష్కరిస్తూ రూపొందించారు. మేకింగ్ పరంగా బడ్జెట్ విషయంలో నిర్మాత అభిషేక్ నామా ఎక్కడా రాజీపడలేదని స్పష్టమవుతోంది. సౌందర్ రాజన్ సినిమాటోగ్రఫీ, గాంధీ నడికుడికర్ ఆర్ట్ వర్క్ ఆకట్టుకుంటున్నాయి. హర్షవర్ధన్ రామేశ్వర్ అందించిన నేపథ్య సంగీతం వీటన్నింటినీ నెక్ట్స్ లెవల్‌కు తీసుకెళ్లేలా ఉంది. డెవిల్ సినిమా ఈ నెల 29న తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ భాషల్లో రిలీజ్ చేస్తున్నారు. ఈ చిత్రానికి శ్రీకాంత్ విస్సా మాటలు, స్క్రీన్ ప్లే, కథను అందించారు. తమ్మిరాజు ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నారు.-------------

# పుష్ప-2 షూట్‌లో బిజీగా అల్లు అర్జున్

## తదుపరి చిత్రంపై ఇప్పటి నుంచే ప్లాన్



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రస్తుతం 'పుష్ప–2' చిత్రంతో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం రామోజీ ఫిల్మ్‌సిటీలో చిత్రీకరణ జరుగుతోంది. జాతర నేపథ్యంలో సాగే పాటను చిత్రీకరిస్తున్నారు. అల్లు అర్జున్, రష్మిక మందన్నాపై ఈ పాటను చిత్రీకరిస్తున్నారు. వచ్చే ఏడాది ఆగస్టు 15న విడుదల చేసేలా షూటింగ్ పార్ట్ పూర్తి చేస్తున్నారు. పుష్ప–2 తర్వాత బన్నీ చేయబోయే చిత్రం గురించి ఓ ఆసక్తికర వార్త నెట్టింట వైరల్ అవుతోంది. జవాన్ తో సూపర్‌హిట్ అందుకున్న యంగ్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో అల్లు అర్జున్ నెక్ట్స్ ప్రాజెక్ట్ ఉంటుందని వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం ఉండబోతోందట. ఇందులో బన్నీ ఓ కొత్త లుక్‌లో కనిపించనున్నారని సమాచారం. వచ్చే ఏడాదిలో ఈ చిత్రం ప్రారంభించాలని అట్లీ అనుకుంటున్నారట. ప్రస్తుతం దీనిపై చర్చలు జరుగుతున్నాయనీ.. త్వరలోనే దీనికి సంబంధిత వార్తలు వెల్లడించనున్నారని టాక్ వినిపిస్తోంది. 'పుష్ప 2' షూటింగ్ పూర్తి కాగానే అట్లీ ప్రాజెక్ట్‌పై బన్నీ పూర్తి దృష్టి పెట్టనున్నట్లు సమాచారం. 'జవాన్' విజయం సాధించిన సందర్భంగా అల్లు అర్జున్ జవాన్ టీమ్‌ను అభినందిస్తూ ట్వీట్ చేశారు. ఆ పోస్ట్‌కు అట్లీని, మ్యూజిక్ దర్శకుడు అనిరుద్ధ్‌ను ట్యాగ్ చేసి 'నా సినిమాకు కూడా ఇలానే మ్యూజిక్ అందించాలని పేర్కొన్నారు.